## వారసుల బరిలో
# లాస్య నందిత విక్టరీ

- గ్రేటర్ బరిలో తండ్రుల చరిష్మాతో బరిలోకి
- అసెంబ్లీ బరిలో సాయన్న కూతురు లాస్య..
- పీజేఆర్ కూతురు విజయ.. గద్దర్ కూతురు వెన్నెల



సిటీబ్యూరో, డిసెంబర్ 3 ( నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో తండ్రుల చరిష్మాతో అసెంబ్లీ బరిలోకి దిగిన ముగ్గురు వారసులతో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత మాత్రమే విజయ దుందుభి మోగించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ నుంచి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్యనందిత బరిలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత విప్లవ గాయకుడు గద్దర్ కూతురు వెన్నెల బరిలో నిలిచారు. వీరిద్దరూ తమ తండ్రుల గుర్తింపుతోనే ప్రచారంలో విరివిగా పాల్గొన్నారు. అయితే లాస్య నందిత కార్పొరేటర్‌గా కూడా రాజకీయాల్లో ఉన్నారు. తండ్రి సాయన్న హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చేశారు. అదే స్థానంలో కొత్తగా గద్దర్ వారసురాలు వెన్నెల ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. రాజకీయ అనుభవం లేకున్నప్పటికీ తన తండ్రి గద్దర్ పేరుతో ఎన్నికల ప్రచారం చేసింది. అయితే ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీనే గెలిపించారు. 17వేలకు పైగా మెజార్టీతో లాస్య బీజేపీపై గెలుపొందారు. కాగా, వెన్నెల మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వెన్నెలకు 20,825 ఓట్లు మాత్రమే వచ్చాయి. బీజేపీ అభ్యర్థి శ్రీగణేశ్‌కు 41,888 ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి దివంగత మంత్రి పీజేఆర్ కూతురు విజయా రెడ్డి ఖైరతాబాద్ బరిలో ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ఆమెపై 22,010 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. విజయా రెడ్డికి 45,358 ఓట్లు పోలయ్యాయి. రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# 17 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం

*అభివృద్ధికే పట్టం గట్టిన నగర ఓటర్*

సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలో 29 స్థానాలకు గాను 17 చోట్ల గులాబీ జెండా ఎగిరింది. ఎంఐఎం 7 స్థానాల్లో పట్టు నిలుపుకోగా..గోషామహల్‌లో బీజేపీ, నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. మొత్తంగా మెజార్టీ స్థానాల్లో గులాబీ హవా కొనసాగింది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 31 స్థానాలకు గాను 17 స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచింది. మొత్తంగా మహానగరంలో బీఆర్ఎస్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది.

### భారీ మెజార్టీతో గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థులు

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. కుత్బుల్లాపూర్ వివేక్ 85,400 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయబావుటా ఎగురవేశారు. కూకట్‌పల్లిలో మాధవరం కృష్ణారావు 71,387, శేరిలింగంపల్లిలో అరికపూడి గాంధీ 56, 713, మల్కాజిగిరిలో 49,811 సికింద్రాబాద్‌లో పద్మారావుగౌడ్ 45, 240, సనత్‌నగర్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ 41,827, రాజేంద్రనగర్ ప్రకాశ్‌గౌడ్ 31,844, అంబర్‌పేటలో కాలేరు వెంకటేశ్ 24,630, ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ 22,010, కంటోన్మెంట్‌లో లాస్య నందిత 17,169 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

# జన సేనకు నిరాశే..!

- గ్రేటర్‌లో కూకట్‌పల్లి స్థానంలో ఓటమి
- మూడో స్థానంలో జన సేన అభ్యర్థి

సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ ) : గ్రేటర్‌లో జనసేనకు నిరాశే ఎదురైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జనసేనలు కలిసి పనిచేశాయి. అందులో భాగంగా జనసేన పలు నియోజకవర్గాల్లో పోటీలో నిలిచింది. కాగా గ్రేటర్‌లో కూకట్‌పల్లి స్థానంలో జనసేన అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ను బరిలో నిలిపింది. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీజేపీ-జనసేనను గెలిపించాలని ప్రజలను కోరారు. కానీ కూకట్‌పల్లిలో ఆ పార్టీకి చేదు అనుభవం ఎదురైంది. మూడో స్థానానికే పరిమితమైంది. కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు 70వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. రెండో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్ కాగా, మూడో స్థానంలో ప్రేమకుమార్ నిలిచారు. జనసేనకు కేవలం 39వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా ఈ స్థానం ఓడిపోయినప్పటికీ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి జనసేనతో బీజేపీకి నష్టమేమి జరగలేదని.. పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతామని చెప్పడం విశేషం.

# గ్రేటర్‌లో కమలానికి..మళ్లీ ఒక్క సీటే..

- గతంలో కంటే 7.84 శాతం ఓట్లు పెరుగుదల
- పలు నియోజకవర్గాల్లో రెండో స్థానంలో బీజేపీ

సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో కమలం గాలి వీచింది. ఒక్క సీటే కైవసం చేసుకున్నప్పటికీ గ్రేటర్‌లోని పలు నియోజకవర్గాల్లో గతంలో కంటే అత్యధికంగా ఓట్లను కైవసం చేసుకుంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గణనీయంగా పుంజుకోవడం విశేషం. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటే 7.84 శాతం ఓట్లు అధికంగా సాధించింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో బీజేపీ 12.34 శాతం ఓట్లు సాధించగా, 2018లో 12.15 శాతం ఓట్లు దక్కించుకుంది. గ్రేటర్‌లోని 29 నియోజకవర్గాల్లో 19.99 శాతం ఓట్లు కైవసం చేసుకుంది. గ్రేటర్‌లో ఒక్క గోషామహల్‌లో మాత్రమే బీజేపీ బోణి కొట్టింది. కాగా, ఎల్బీనగర్‌లో బీజేపీకి 88,883 ఓట్లు రాగా, కుత్బుల్లాపూర్‌లో 1,02,423 ఓట్లు వచ్చాయి. మహేశ్వరంలో 99,391 ఓట్లు, రాజేంద్రనగర్‌లో 89,638 ఓట్లు, శేరిలింగంపల్లిలో 79,664 ఓట్లు బీజేపీకి వచ్చాయి. గ్రేటర్‌లోని కుత్బుల్లాపూర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఎల్బీనగర్, కంటోన్మెంట్, సనత్‌నగర్, అంబర్‌పేట్ స్థానాల్లో బీజేపీ రెండో స్థానంలో నిలవడం విశేషం. కాగా, గ్రేటర్ వ్యాప్తంగా పోలైన మొత్తం ఓట్లు 1,11,14,285లో బీజేపీ 11,66,859 ఓట్లు సాధించింది. జనసేనతో పొత్తు కలిసొచ్చిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.




ఉప్పల్ శిల్పారామంలో నృత్యం చేస్తున్న చిన్నారులు

# అలరించిన కూచిపూడి నృత్యాంజలి

రామంతాపూర్, డిసెంబర్ 3 : ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్యాంజలి ఆహూతులను అలరించింది. కూచిపూడి గురువు ఆడపా భరణి శిష్యబృందం చే వినాయక కౌతం, హజవదాన, మహాగణపతిం, పరమ పురుషుడు, జయ జనార్దన, రామభద్రరారా, దశావతారాలు, అయిగిరినందిని, మామ వతు, శ్రీసరస్వతి, జయలక్ష్మి, రామాయణం,

కృష్ణ జననం శబ్దం, శివాష్టకం, గిరికల్యాణం తదితర కీర్తనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హృదయ, రాగిణి, హంసిని, కనిష్క, శ్వేత, పూర్ణిక, దేవి, కృతి, అఖిల, మనోజ్ఞ, ప్రణతి, శ్రీవల్లి, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు 14..ఇప్పుడు 17

సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహా నగరంలోని ఓటర్లు అభివృద్ధి ఎజెండాగా ఎన్నికల తీర్పు ఇచ్చారు. ఆనవాయితీగానే పని చేసిన పార్టీ వైపు మొగ్గు చూపారు. 2014లో ఎన్నికలు జరిగాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో 15 నియోజకవర్గాలు, ఉమ్మడి రంగారెడ్డిలోని 14 నియోజకవర్గాలు... మొత్తం 29 నియోజకవర్గాల్లో సుమారు 93,03,448 మంది ఓటర్లు ఉండగా... 50,53,181 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అంటే 54.31 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కేవలం నాలుగు స్థానాలు మాత్రమే కైవసం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ 11, కాంగ్రెస్ రెండు, బీజేపీ ఐదు స్థానాల్లో గెలవగా... మజ్లిస్ ఏడు స్థానాలను గెలుచుకుంది. ఓట్ల వాటా చూస్తే.. బీఆర్ఎస్ 22.57 శాతం, టీడీపీ 20.90 శాతం, కాంగ్రెస్ 16.81 శాతం, బీజేపీ 12.39 శాతం, మజ్లిస్ 15.53 శాతంగా ఉన్నాయి.

**గ్రేటర్‌లో బీఆర్ఎస్ బలం పెరిగింది ఇలా...**

| | |
|---|---|
| 2014 | 3 |
| 2018 | 14 |
| 2023 | 17 |

**గ్రేటర్‌లో పార్టీల వారీగా ఓట్ల షేర్**

| పార్టీ | ఓటు షేర్ |
|---|---|
| బీఆర్ఎస్ | 38.85 |
| బీజేపీ | 22.66 |
| కాంగ్రెస్ | 23.22 |
| ఎంఐఎం | 11.47 |

**మహానగర పరిధిలో పార్టీల బలాబలాలు(శాతంలో)..**

| పార్టీలు | 2018 | 2023 |
|---|---|---|
| బీఆర్ఎస్ | 41.26 | 39.57 |
| కాంగ్రెస్ | 19.80 | 27.97 |
| బీజేపీ | 12.15 | 19.79 |
| ఎంఐఎం | 9.05 | 8.77 |

| అసెంబ్లీ | మొత్తం | పోలైన ఓట్లు | ఓటింగ్ శాతం | బీఆర్ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ | ఎంఐఎం | మెజార్టీ | గెలుపు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ముషీరాబాద్ | 3,01,788 | 1,52,550 | 50.55 | 75,207 | 37,410 | 35,423 | – | 37,797 | బీఆర్ఎస్ |
| అంబర్‌పేట్ | 2,77,103 | 1,45,470 | 52.50 | 74,416 | 18,004 | 49,879 | – | 24,537 | బీఆర్ఎస్ |
| ఖైరతాబాద్ | 2,96,014 | 1,54,146 | 52.07 | 67,368 | 45,358 | 38,094 | – | 22,010 | బీఆర్ఎస్ |
| సనత్ నగర్ | 2,49,022 | 1,29,387 | 51.96 | 72,557 | 22,492 | 30,730 | – | 41,827 | బీఆర్ఎస్ |
| సికింద్రాబాద్ | 2,62,517 | 1,41,105 | 53.75 | 78,223 | 32,983 | 25,202 | – | 45,240 | బీఆర్ఎస్ |
| కంటోన్మెంట్ | 2,50,733 | 1,23,766 | 49.36 | 59,057 | 20,825 | 41,888 | – | 17,169 | బీఆర్ఎస్ |
| గోషామహల్ | 2,70,623 | 1,49,857 | 55.37 | 80,182 | 6265 | 58,725 | – | 21,457 | బీజేపీ |
| కార్వాన్ | 35,9431 | 1,75,107 | 48.72 | 29,194 | 18,160 | 41,402 | 83,388 | 41,984 | ఎంఐఎం |
| నాంపల్లి | 3,32,764 | 1,51,595 | 45.56 | 15,378 | 59,888 | 11,163 | 62,063 | 2175 | ఎంఐఎం |
| మలక్‌పేట్ | 3,17,866 | 1,31,354 | 41.32 | 18,583 | 29,516 | 23,505 | 55,609 | 26,093 | ఎంఐఎం |
| యాకుత్‌పురా | 3,53,128 | 1,39,990 | 39.64 | 15,125 | 6776 | 21,858 | 45,990 | 810 | ఎంఐఎం |
| చార్మినార్ | 2,26,117 | 97,830 | 43.27 | 8874 | 10,899 | 26,250 | 49,103 | 22,853 | ఎంఐఎం |
| బహుదూర్‌పురా | 3,16,666 | 1,44,094 | 45.50 | 22,426 | 14,448 | 11,621 | 89,451 | 67,025 | ఎంఐఎం |
| చాంద్రయణ గుట్ట | 3,37,815 | 1,52,898 | 45.26 | 18,116 | 14,589 | 16,414 | 99,776 | 81,660 | ఎంఐఎం |
| ఎల్బీనగర్ | 59,3712 | 29,1347 | 49.07 | 1,11,197 | 83,157 | 88,883 | – | 22,314 | బీఆర్ఎస్ |
| శేరిలింగంపల్లి | 7,32,587 | 3,57,074 | 48.74 | 1,56,577 | 1,09,930 | 79,664 | – | 46,647 | బీఆర్ఎస్ |
| రాజేంద్రనగర్ | 5,81,937 | 3,24,917 | 55.83 | 1,21,734 | 82,057 | 89,638 | 25,670 | 32,096 | బీఆర్ఎస్ |
| మహేశ్వరం | 5,46,577 | 3,06,334 | 56.05 | 1,25,578 | 70,657 | 99,391 | – | 26,187 | బీఆర్ఎస్ |
| కూకట్‌పల్లి | 4,63,807 | 2,49,894 | 53.88 | 1,35,635 | 65,248 | 39,830 | – | 70,387 | బీఆర్ఎస్ |
| ఉప్పల్ | 5,29,396 | 2,72,870 | 51.54 | 1,32,927 | 83,897 | 47,332 | – | 49,030 | బీఆర్ఎస్ |
| కుత్బుల్లాపూర్ | 6,99,402 | 3,99,752 | 57.19 | 1,87,999 | 1,01,554 | 1,02,423 | – | 85,576 | బీఆర్ఎస్ |
| మల్కాజిగిరి | 4,88,984 | 2,64,189 | 54.03 | 1,25,049 | 75,519 | 55,427 | – | 49,530 | బీఆర్ఎస్ |
| మొత్తం | 8,78,7629 | 44,55,526 | 50.70 | 1,73,1402 | 10,09,632 | 10,34,742 | - | 5,11,050 | |